

**శ్రీ ఎమ్బీయస్ ప్రసాద్ (1951-) ఆంగ్లాంధ్రాలలో కథారచయిత, వ్యాసరచయిత. అనువాదకుడు, సంపాదకుడు, వెబ్‌సైట్‌లో శీర్షికా నిర్వాహకుడు. రేడియో జాకీ, టీవీ యాంకర్. వీరు వ్రాసిన అనేక కథలు బహుమతులనందాయి. వందలాది కథలు, వేలాది వ్యాసాలు రాశారు. ఇప్పటివరకు 25 పుస్తకాలు వెలువడ్డాయి. మరో 20 పుస్తకాలు ఈ-బుక్స్‌గా వెలువడ్డాయి. వీరి సాహితీవ్యవసాయం బహుముఖాలుగా సాగింది. కాస్త విపులంగా చెప్పాలంటే....**

**కథారచయితగా...** ✦ **హాస్య రచనలు –** అచలపతి కథలు, రాంపండు లీలలు, (ఉడ్‌హౌస్ స్ఫూర్తితో రాసినవి) పొగబోతు భార్య, టేకిట్ ఈజీ కథాసంకలనాలు, ఇంకా ఇతర కథలు ✦**సీరియస్ రచనలు –** కాగితాల బొత్తి కథాసంకలనం, ఇంకా వందలాది ఇతర కథలు, ✦ **క్రయిమ్ రచనలు –** కథా సంకలనం – .38 కాలిబర్, **నవలలు –** ఉమనీటర్, 'టార్గెట్ 8'

**ఇండో – ఆంగ్లియన్ రచయితగా...** ✦ ఇంగ్లీషులో స్వతంత్రంగా కథలు రాసే అతి కొద్దిమంది తెలుగువాళ్లలో వీరొకరు. వీరు రాసిన కథలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఎలైవ్, విమెన్స్ ఎరా, ఎపి టైమ్స్ లలో ప్రచురితమవుతూంటాయి. "ద లాస్ట్ విష్", "డెత్ ఆఫ్ ఎ ఫ్యుజిటివ్", "యువర్స్ ట్రూలీ దండపాణి", "ద సెఫాలజిస్ట్", "ద నెగోషియేటర్", "మిసెస్ సేఠ్" వాటిలో కొన్ని.

**వ్యాసరచయితగా...** ✦ **రాజకీయ చరిత్ర –** "హిస్టరీ మేడీజీ" "రాజీవ్ హత్య". "గోడ్సేని ఎలా చూడాలి?" ఇంకా అనేక ఇతర రచనలు, ప్రస్తుతం "తమిళ రాజకీయాలు", "నిజాం కథలు", "ఎమర్జన్సీ ఎట్ 40" సీరియల్స్ రాస్తున్నారు. వాటిలో కొన్ని భాగాలు ఈ-బుక్స్‌గా వెలువడ్డాయి. ✦ **లలితకళలు –** హిందీ, ఇంగ్లీషు సినీ కళాకారులపై అనేక వ్యాసాలు రాశారు, రాస్తున్నారు. ఇతర భాషా రచనల, చిత్రాలపై ఆధారపడిన తెలుగు సినిమాల గురించి "సినీమూలం" సీరియల్ ✦ కొన్ని మేలైన తెలుగుకథలను "నచ్చిన కథలు" పేరుతో సంకలనం చేశారు. ఈ-బుక్‌గా లభిస్తోంది. "బైబిల్"ను అందరికీ అనువైన రీతిలో "బైబిల్ కథలు"గా రాశారు.

**జీవితచరిత్రకారునిగా...** ✦ హిందీ నటగాయకుడు కిశోర్ కుమార్ పై "కిశోర్ జీవనఝరి" పుస్తకం వెలువరించారు. "ప్రాణ్?", "హేమమాలిని" "వినోద్ మెహతా" పై రాసిన పుస్తకాలు ఈ-బుక్స్‌గా వెలువడ్డాయి. "జగన్ ప్రస్థానంలో ఓ దశాబ్ది (2009-19)" పుస్తకంగా వెలువడింది.

**సినీరంగంలో...** ప్రఖ్యాత సినీదర్శకుడు గుణశేఖర్ "రుద్రమదేవి" సినిమా కథాపరిశోధనా బృందం (డా. ముదిగొండ శివప్రసాద్, శ్రీ మధుబాబులతో)లో సభ్యుడు ✦ అక్కినేనిపై ఇంగ్లీషులో వెలువడిన డాక్యుమెంటరీకి స్క్రిప్టు అందించారు

**అనువాదకుడిగా...** ✦ **హిందీ నుండి తెలుగులోకి –** గంగాధర్ గాడ్గీళ్ "బండోపంత్" కథలు, యితర కథలు ✦ **ఇంగ్లీషు నుండి తెలుగులోకి –** పి జి ఉడ్‌హౌస్, డరోతీ పార్కర్, అగాథా క్రిస్టి మొ. వారి కథలు ✦ **తెలుగునుండి నుండి ఇంగ్లీషు –** ముళ్లపూడి వెంకటరమణ, చంద్ర రచనలకు వీరి అనువాదాలు తానా సువెనీర్ (1995), ఎపి టైమ్స్‌లో ప్రచురితమయ్యాయి. ✦ పిల్లలకోసం డా. డూలిటిల్ ఇంగ్లీషు సినిమాను తెలుగులో నవలగా రాశారు.

**ఇవి కాక...**

**కాలమిస్టుగా..** ✦ గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్ అనే వెబ్‌సైట్‌లో ప్రస్తుత రాజకీయ, సామాజిక అంశాలపై "ఎమ్బీయస్ కబుర్లు" అనే శీర్షికను 2009 నుండి నిర్వహిస్తున్నారు.

**సంకలనకర్తగా, సంపాదకుడిగా...**బాపు-ముళ్లపూడిల "బొమ్మా-బొరుసూ" (1995)కు రమణగారి రచనలను సేకరించారు. శ్రీ 8-సంపుటాల 'ముళ్లపూడి సాహితీ సర్వస్వం' (2000-2006)కు సంకలనం, సంపాదకత్వం, ముందుమాట ✦ "బాపురమణీయం" ద్వితీయముద్రణకు సంపాదకత్వం ✦ బాపు-రమణల "కోతికొమ్మచ్చి" సీరీస్ పుస్తకాల రూపకల్పనలో ముఖ్యభూమిక

**పత్రికా సంపాదకుడిగా....**స్టేటుబ్యాంకు ఆఫీసరు ఉద్యోగం నుండి స్వచ్ఛంద పదవీవిరమణ చేసి "హాసం" పత్రిక (2001-2004)కు మేనేజింగ్ ఎడిటర్‌గా..

**ప్రచురణా నిర్వహణ ....** ✦ హాస్య-సంగీత అంశాలపై ప్రముఖుల పుస్తకాలు ప్రచురించిన 'హాసం' ప్రచురణలకు (ఇప్పటి వరకు 35 పుస్తకాలు) సంచాలకుడు ✦ రాష్ట్రవ్యాప్తంగా శాఖలున్న 'హాసం క్లబ్స్'కు సంధానకర్త

**రేడియో జాకీగా...** 2005 నుండి శాటిలైట్ రేడియో "వరల్డ్‌స్పేస్"లో స్పందన తెలుగు రేడియో స్టేషన్‌లో వారం వారం 'పడక్కుర్చీ కబుర్లు' కార్యక్రమంలో రెండేళ్లపాటు వివిధ విషయాలపై ప్రసంగించారు. ✦ కోతికొమ్మచ్చి ఆడియో పుస్తకానికి స్వరదాతల్లో ఒకరు

**టీవీ యాంకర్‌గా ..** ఇతర భాషా చిత్రాలనుండి స్ఫూర్తి పొందిన తెలుగు సినిమా రచయితలు తెలుగు వెర్షన్‌కు ఏ విధంగా మెరుగులు దిద్దారో వివరించే 'ఇదీ అసలు కథ' కార్యక్రమం రచన, వాయిస్ ఓవర్, యాంకరింగ్- వనితా టీవీలో -సమర్పించారు. ఈ కార్యక్రమం 2009 రజిత నంది ఎవార్డు గెలుచుకుంది.

**పురస్కారాలు, బహుమతులు –** ✦ తెలుగు యూనివర్శిటీ నుండి 'హాస్యరచయితగా కీర్తి పురస్కారం, 2009 ✦ హాస్యరచయితగా ఆంధ్రసారస్వత సమితి, మచిలీపట్నం 2011 ఉగాది పురస్కారం ✦ "స్వాతి" వీక్లీ కథల పోటీలో చాలాసార్లు ప్రథమ బహుమతులు ✦ ఢిల్లీ తెలుగు ఎకాడమీ, 2014 ఉగాది పురస్కారం ✦ తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) వారిచే 2015లో లండన్‌లో సన్మానం

అడ్రసు MBS Prasad - email: mbsprasad@gmail.com